# చిట్టి కథ

- జెన్



## పాస్‌వర్డ్

అతని సెల్‌ఫోన్
చొరవగా లాక్కుంది.
పాస్‌వర్డ్?
తన పేరుకు లవ్ యూ
జోడించి
ప్రయత్నించింది.
ఫోన్ ఓపెన్ అయ్యింది.
అతని మనసూ తెలిసింది.

## బ్యాడ్ మార్నింగ్

పొద్దున్నే.. భార్యను తిట్టాడు.
పిల్లల్ని కొట్టాడు.
ముసలి తల్లిని బాధపెట్టాడు.
సోషల్ మీడియాలో మాత్రం
అందరికీ..
'గుడ్ మార్నింగ్' చెప్పాడు.





## యువరానర్

అతను
పేరున్న లాయర్.
అనర్గళంగా వాదిస్తాడు.
ఓటమి ఎరుగడు.
కానీ, కోర్ట్ రూమ్‌లో
తొలిసారి తడబడ్డాడు.
కొత్తగా వచ్చిన జడ్జి
..ఆయన భార్యే!

## ఏం చెప్పాలి?



చాన్నాళ్ల తర్వాత
కనిపించాడు.
'ఎలా ఉన్నావ్?' అన్నాడు.
బాగాలేనంటే
బాధపడతాడు.
బావున్నానంటే
అస్సలు నమ్మడు.



## మరో టీ..

రెండో కప్పు చాయ్
అడిగాడంటే..
టీ ప్రేమికుడైనా కావాలి.
నీ ప్రేమికుడైనా కావాలి.